# ఘనంగా మామిడి మహేందర్ జన్మదిన వేడుకలు



వరంగల్ వాయిస్ పాత్రికేయుడు మామిడి మహేందర్ 58వ జన్మదిన వేడుకలను హనుమకొండలోని పత్రికా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో బూర రామనాథం, న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి సామల సూర్యప్రకాశ్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, వెన్ను రాము తదితరులు పాల్గొన్నారు.– **వరంగల్ వాయిస్, హనుమకొండ**


వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 233
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
జూన్ 16, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# బొక్కలో వేయిస్తా..



**కాదు, కూడదంటే కార్యకర్తలతో కొట్టిస్తా**

- మేం పిలిస్తే తప్ప మా కార్యక్రమాలకు రావొద్దు
- పాత్రికేయులకు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి హెచ్చరిక
- స్వయంగా ఫోన్ చేసి బెదిరింపులు
- ఆమె తీరుపై మండిపడుతున్న జర్నలిస్టులు

మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మేం చెప్పకుండా మా పార్టీ కార్యక్రమాలను కవర్ చేయవద్దు.. మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి.. కాదు, కూడదంటే మా కార్యకర్తలతో కొట్టిస్తా.. పోలీసులతో అరెస్ట్ చేయిస్తానంటూ మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జర్నలిస్టులను హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారంటూ నిలదీస్తున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా హామీల అమలుకు అడుగు పడడంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రజలు తిరగబడుతున్న దృశ్యాలను కవర్ చేసి పత్రికల్లో ప్రచురించడంతో అసహనానికి గురైన ఝాన్సీ రెడ్డి ఒంటి కాలిపై లేచారు. పాత్రికేయులకు స్వయంగా కాల్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై జర్నలిస్టుల సంఘాలు మండిపడుతున్నాయి. ఆమె వ్యవహార శైలిని తప్పుబడుతున్నారు. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నారు. - **వరంగల్ వాయిస్ ప్రతినిధి**



8లో..

## కౌన్సిల్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్‌తో కలిసి పనుల పురోగతి పరిశీలన

## కేటీఆర్‌ను కలిసిన జిల్లా నేతలు



ఫార్ములా ఇ–1 రేసు వ్యవహారంలో ఏసీబీ కోర్టు ముందు విచారణకు హాజరవడానికి వెలుతున్న మాజీ మున్సిపల్ శాఖామాత్యులు, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ను సోమవారం తెలంగాణ భవన్ లో వరంగల్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి మర్యాద పూర్వకంగా కలసి సంఘీభావం తెలిపారు.
–**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ**



2లో..

## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- మేయర్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

- **రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
- **మేయర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ఉత్తర్వుల జారీ ప్రక్రియను నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తామంటూ ప్రకటించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇంటిని ఇవ్వాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసిందని ప్రకటించారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇంటిని నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.

### 1,659 పత్రాల పంపిణీ..

వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 1,659 ఇండ్ల ఉత్తర్వుల పత్రాలను సోమవారం లబ్ధిదారులకు కొండా సురేఖ చేతుల మీదుగా అందజేశారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు. అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు.

### కలలను సాకారం చేస్తున్నాం..

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. నిరుపేదలు సుదీర్ఘ కాలంగా డబుల్ బెడ్ రూంల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చామన్నారు. ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమన్నారు. ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. ఇంచార్జి మంత్రి పొంగులేటి, స్థానిక మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలోని స్లం ఏరియాల్లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణ చందర్, ఓని స్వర్ణ లత, పూర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామి రెడ్డి, పీడీ హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్ డీఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ లో సత్తా చాటిన విద్యార్థులు

□ **ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్**

**వరంగల్ వాయిస్, పరకాల :** ఇంటర్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ ప్రకటించారు. జనరల్ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 14 మంది విద్యార్థులకుగాను 14 మంది ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరంలో 20 మంది విద్యార్థులకు గాను 18 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటివరకు 116 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకొన్నారన్నారు. అధ్యాపకులతో కలిసి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని విద్యార్థులను కోరడం జరుగుతుందన్నారు. తమ కళాశాలలో జనరల్ విభాగంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు, ఒకేషనల్ విభాగంలో ఎంఎల్ టీ, ఎంపీహెచ్ డబ్ల్యు (ఎఫ్), ఎల్ఎండీటీ, పీఎస్ టీటీ, ఎంఈ కోర్సులు తెలుగు, ఇంగ్లిష్ మీడియాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేయడంతో పాటు, స్కాలర్ షిప్ సౌకర్యం, విశాలమైన క్రీడా మైదానం, ప్రశాంతమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు, ఎప్ సెట్, ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు కూడా విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు, ప్రభుత్వం ఉచితంగా ఇంజినీరింగ్, వైద్య విద్యను చదివే అవకాశం కల్పిస్తుందన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 70మందికి ఇందిరమ్మ ఇండ్లు

- **కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**
- **ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ అందజేత**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకోవాలని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. సోమవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 42వ డివిజన్ కు చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ 42 డివిజన్ కు చెందిన 70 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు. మిగతా అర్హులైన లబ్ధిదారులకు కూడా త్వరలోనే ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముగ్గులు పోసుకొని ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకోవాలని గుండు చందన పూర్ణచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధికారి ఆరోగ్యం, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, నాయకులు దామెరకొండ కరుణాకర్, బొలుగొద్దు అనిల్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, పాలకుర్తి సుమన్, విలాసాగరం శ్రీనివాస్, కంచ మల్లయ్య, శంకేషి అనిల్, ఆవునూరి కుమార్, కర్ర కుమార్, చిట్ల హేమలత, శివ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మెగా మినరల్ వాటర్ కూలర్ ప్రారంభం




### కోర్టులోని మహాత్మా గాంధీ హాల్ లో ఏర్పాటు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులోని మహాత్మాగాంధీ హాల్ లో సీనియర్ న్యాయవాది కొక్కొండ రమేష్ ఆర్థిక సహాయంతో వరంగల్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వలుస సుదీర్, పులి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మినరల్ వాటర్ కూలర్ ను సీనియర్ న్యాయవాది రొండ్ల భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలుస సుధీర్ మాట్లాడుతూ గత కొంత కాలంగా న్యాయవాదులు తాగు నీటికి ఇబ్బంది పడుతూ ఉండటంతో గమనించి కొక్కొండ రమేష్ వాటర్ కూలర్ ఏర్పాటుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుంచి కోర్ట్ కు న్యాయవాదులు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేవిధంగా మినరల్ వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్ధన్, వరంగల్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డి.రమా కాంత్, హనుమకొండ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొత్త రవి, వరంగల్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మైదం జయపాల్, జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, లేడీ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ శివప్రసాద్, సీనియర్ ఈసీలు సిరబోయిన శ్రీనివాస్, ఇజ్జగిరి సురేష్, కలకోట్ల నిర్మలా జ్యోతి, ఈసీ మెంబర్లు మర్రి రాజు, మహేందర్, రవి, తోట అరుణ, సీనియర్ న్యాయవాదులు చాపర్తి ప్రభాకర్, వై.నాగేందర్, చోల్లేటి రామకృష్ణ, కె.అంబరీష్ రావు,

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలకు ఆకారం

**● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్‌లోని లష్కర్ సింగారంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు పూజ కార్యక్రమం నిర్వహించి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో నివసిస్తున్న తమకు సొంత ఇల్లు సాకారమయ్యేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఎన్నో వాగ్దానాలు చేశారని, కానీ వాటిని అమలు చేయలేదని విమర్శించారు. అయితే, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన సంక్షేమ పాలన అమలవుతోందని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాల అమలుకు ముందుకు సాగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను మంజూరు చేసి, ప్రతి అర్హుడికి ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే నాయిని వెల్లడించారు. 53వ డివిజన్‌లో పేదలు అధికంగా ఉన్నందున, కేటాయించిన వాటికంటే అధిక ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాబాయ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్, రహీమున్నీసా, నాయకులు ఎర్ర మహేందర్, మట్టెడ అనిల్ కుమార్, శ్యామ్, రేణికుంట ప్రవీణ్, సత్తార్, కాసిం, ఎర్ర చందు, రజిత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సు



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో తహసీల్దార్ నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ధరణితో రైతులకు జరిగిన నష్టాలను, భూభారతితో రైతులకు కలగనున్న లబ్ధిని తౌటం ఝాన్సీరాణి సవివరంగా వివరించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దర్మ్మల సదానందం, బొల్లం రాజిరెడ్డి, ధర్మల రమేష్, ధర్మల శ్రీకాంత్, గూడెపు మొగిలయ్య, వల్లాల శ్రీనివాస్, జనగాని కుమారస్వామి, తొగరి అజయ్, కన్నెబోయిన కుమారస్వామి, వడ్లకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచాలి



**వరంగల్ వాయిస్, వరంగల్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన వాగ్దానం అమలుకు ప్రభుత్వం ఏం ప్రయత్నం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రులు ఆయా జిల్లాల్లో తెలియజేస్తున్నారని, అయితే బీసీ రిజర్వేషన్ల గురించి మాత్రం ఎలాంటి ప్రస్తావన చేయడం లేదని వెంకట్రాములు అన్నారు. బీసీల రిజర్వేషన్‌పై శాసనసభ ఆమోదించిన బిల్లులు రాష్ట్ర గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపినా, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుపై స్పందించి, 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ప్రయత్నం చేయడం లేదంటే బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్‌పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాట ఏమైందని వెంకట్రాములు ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టకపోతే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తాటిపాముల వెంకట్రాములు హెచ్చరించారు.

# బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇళ్లు



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** హుజూరాబాద్ పట్టణంలో బేడ బుడగ జంగం జన సంఘం చొరవతో 15 ఇందిరమ్మ ఇళ్లను ఆ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబాలకు మంజూరు చేశారు. గత ముప్పై సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో జీవిస్తున్న తమ ప్రజల సమస్యను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఇళ్లను మంజూరు చేశారు. బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్యల ఆధ్వర్యంలో ఇటీవల ప్రణవ్ బాబును కలిసి తమ కమ్యూనిటీ ఎదుర్కొంటున్న గృహ సమస్యను వివరించారు. హుజూరాబాద్ లో సుమారు మూడు దశాబ్దాలుగా ఇళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్న బేడ బుడగ జంగాలు పూరి గుడిసెల్లోనే కాలం వెళ్లబుచ్చుతున్నారని తెలిపారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ప్రణవ్ బాబు, వెంటనే 15 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు అంగీకరించారు. తమ విజ్ఞప్తిని మన్నించి, త్వరితగతిన ఇళ్లను మంజూరు చేసినందుకు ప్రణవ్ బాబుకు బేడ బుడగ జంగం జన సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈరోజు బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు, గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర నాయకులు వాన రాశి జాన్, రేవల్లి వెంకటేష్, చింతల అంజి, భూతం అంజి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో అసిస్టెంట్ కమాండెంట్ డీఎస్పీ తిరుపతి పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో అసిస్టెంట్ డీఎస్పీ పైడిపెల్లి తిరుపతి కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని డీఎస్పీ తిరుపతి ఈ సందర్భంగా అన్నారు.

# రఘునాథపల్లిలో పలకల పంపిణీ



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో పలకలు బల్పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్, కార్యదర్శి కరీంకొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పూర్వ క్లబ్ అధ్యక్షుడు మంచోజు లక్ష్మీనారాయణ, సీనియర్ క్లబ్ నాయకులు కూరెల్లి వేద కుమార్ గుప్తా, ఎండీ రహీం పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**◆ ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్**



**వరంగల్ వాయిస్, హుజూరాబాద్:** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, ఇది కేవలం ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు హుజూరాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో మంజూరైన 27 ఇందిరమ్మ ఇళ్లలో 20 మంది లబ్ధిదారులకు ఆయన పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం, పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్‌పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ప్రణవ్ పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసెల్లో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ప్రభుత్వం ఇళ్లు ఇచ్చి తమను ఆదుకుందని వారు పేర్కొన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇల్లు అకాల వర్షానికి కూలగా, ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ప్రణవ్ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆమెకు పట్టాను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి, రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పదేళ్లుగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకమైనా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**వరంగల్ వాయిస్, దామెర:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు దామెర మండలం పులుకుర్తి గ్రామంలో ముగ్గులు వేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పులుకుర్తి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్. వెంకటేష్, కార్యదర్శి ఏ. శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గన్ను వెంకటేశ్వర్లు, మూరె రాజు, గోవిందు, సునీత, ఆదామ్, కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ బొల్లం వేణుగోపాల్, ఎం. కిరణ్ కుమార్, జి. ప్రేమ్ కుమార్, లింగాల రాజ్ మేస్త్రి, ఎం. రవి, కారోబార్ జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల చెల్లించాలి

### కలెక్టరేట్ ఎదుట మాజీ సర్పంచుల నిరసన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** గ్రామ పంచాయతీల ద్వారా చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మాజీ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మాజీ సర్పంచులు కలెక్టరేట్ ప్రాంతాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు మాట్లాడుతూ, అప్పులు చేసి చేసిన అభివృద్ధి పనుల డబ్బులకు వడ్డీలు పెరిగిపోతుండటంతో ఆర్థికంగా మాజీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆత్మహత్యలను నివారించేందుకు ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పదవీకాలం ముగిసినా బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో సర్పంచులు ఆందోళన చెందుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా నేటికీ బిల్లులు చెల్లించలేదని నవీన్ రావు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి సర్పంచులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఆందోళనలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నల్లాని నవీన్ రావుతో పాటు పలువురు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## వెండి వస్తువుల తయారీకి విరాళం



**వరంగల్ వాయిస్, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి విశేష పూజలు చేశారు. పూజ కార్యక్రమం అనంతరం, గణపురం వాస్తవ్యులైన రాచర్ల సరోజన, ఆనందం దంపతులు స్వామివారికి వెండి గొడుగులు, వెండి ధనస్సు, విల్లు తయారీ నిమిత్తం రూ. 40,000 లను ఆలయ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ, గణపురం గ్రామంలోని రామాలయం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిలో భాగంగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు, విల్లు, ధనస్సును అందజేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బటిక స్వామి, మాదాస్ అర్జున్, బూర రాజగోపాల్, మాదాస్ మొగిలి, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి పాల్గొన్నారు.

## పరకాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**వరంగల్ వాయిస్, పరకాల:** స్థానిక శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు భూమి పూజ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కుంకుమేశ్వర ఆలయ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు నూతన ఇళ్ల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్‌లు పంచగిరి జయమ్మ, ఏకు రాజు, మార్గ ఉమా రఘుపతి, నల్లెల్ల అనిల్, జాఫర్ రిజ్వి, పట్టణ ఉపాధ్యక్షులు ఒంటరి శ్రావణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు, దార్నా వేణుగోపాల్, మచ్చ సుమన్, ఎండీ ఆలీ, గడ్డం శివకుమార్, గొట్టె రమేష్, పలు వార్డుల వార్డు ఆఫీసర్‌లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వనభోజనాలు ఘనంగా నిర్వహిస్తాం

- గడ్డం భాస్కర్ ఆధ్వర్యంలో సమాయత్త సమావేశం
- పెద్ద ఎత్తున హాజరైన పద్మశాలి కుల బాంధవులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** నవంబర్ మాసంలో వచ్చే కార్తీక మాస వనభోజనాలను ఈసారి హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. దీనిపై ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షతన ఆదివారం సర్క్యూట్ హౌస్ రోడ్‌లోని రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ నివాసంలో సమాయత్త సమావేశం జరిగింది. మొట్టమొదటిసారిగా నిర్వహించనున్న పద్మశాలీల కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో పాటు, కార్యక్రమ నిర్వహణకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం తరపున నిర్వహించబోయే ఈ వనభోజన కార్యక్రమాన్ని అందరి సహకారంతో పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి జిల్లాలోని అన్ని మండలాల పద్మశాలి కుల బాంధవులు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పద్మశాలీలు తమ డైనమిజాన్ని ప్రదర్శిస్తూ సమాజానికి సత్తా చూపాలని, అన్ని రంగాల్లో రాణించేలా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వరంగల్ వాయిస్ ఎడిటర్, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ కార్తీక వన మాస భోజనాల కార్యక్రమానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ మొట్టమొదటి సారి హనుమకొండ జిల్లాలో నిర్వహించే కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి కుల బాంధవులు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "మార్కండేయ, పద్మశాలి" నినాదాలతో పద్మశాలి కుల బాంధవులు హోరెత్తించారు. రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులందరి సహకారం తప్పనిసరిగా ఉండాలని, సమిష్టి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని తెలిపారు. హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకన్న, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, కూచన దశరథం, దేవులపల్లి సాయి రాజ్, శ్యాంసుందర్, నగేష్, గోలి రవి పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.





# అనుమతి లేని షాహీన్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోండి

- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్:** వరంగల్ మండలం ఎల్బీనగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నడుస్తున్న షాహీన్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు హకీమ్ నవీద్, గడ్డం నాగార్జున, ఎల్. శరత్, చుక్క ప్రశాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనుమతి లేని షాహీన్ హైస్కూల్ బోర్డులను తొలగిస్తామని వరంగల్ జిల్లా డీఈఓ జ్ఞానేశ్వర్ హామీ ఇచ్చినా, ఆయన పరోక్షంగా స్కూల్ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. షాహీన్ స్కూల్‌కు అనుమతి లేదని మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, స్కూల్ యాజమాన్యం అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటూ స్కూల్‌ను



నిర్వహిస్తోందని, బోర్డులను తొలగించకుండా, సీజ్ చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గతంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్న డీఈఓను తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

# పద్మశాలి పరపతి సంఘం సేవలు ఎనలేనివి

- ప్రశంసించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- సంఘ భవనానికి రూ. 5 లక్షల నిధులు కేటాయిస్తా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొత్తూరులోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో పద్మశాలి పరపతి సంఘం 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరపతి సంఘం సేవలను కొనియాడటంతో పాటు, సంఘ భవనానికి తన ఎమ్మెల్యే నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వార్షికోత్సవంలో సంఘం అధ్యక్షుడు తౌటం విజేందర్ అధ్యక్షోపన్యాసం చేయగా, ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్ సంఘం నివేదికను చదివి వినిపించారు. కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ ఆస్తి, అప్పుల పట్టికలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థికంగా ప్రతి సభ్యుడు ఎదగడానికి పరపతి సంఘాలే మూలమని పేర్కొన్నారు. చదువులు, పెళ్లిళ్లు, ఆరోగ్య అవసరాల కోసం పరపతి సంఘాలు అందిస్తున్న తోడ్పాటును ఆయన ప్రశంసించారు. సంఘ భవనానికి మంజూరు చేసిన 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని సభ్యుల సమక్షంలో అందజేశారు. అనంతరం, ఇంటర్మీడియట్, పదో తరగతిలో అత్యధిక



మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు తౌటం విజేందర్, ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు చిప్ప మురళి, బింగి చంద్రశేఖర్, పాశికంటి సుధాకర్, రామ వెంకటయ్య, సహాయ కార్యదర్శులు తౌటం ఆనందం, బింగి సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలైన మాటేటి సూర్యనారాయణ, తౌటం శివాజీ, కార్యవర్గ సభ్యులు తౌటం అశోక్, బింగి అనిల్ కుమార్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు తౌటం సంతోష్, ప్రధాన కార్యదర్శి బింగి అనిల్, కోశాధికారి బింగి సుకుమార్ తో పాటు సుమారు 200 మంది పద్మశాలి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**వరంగల్ వాయిస్, జనగామ:** ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి ఆయన ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులపైన క్షేత్రస్థాయి విచారణ చేసి, సమస్యలను పరిష్కరించి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి 56 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ... మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రొసీడింగ్స్ తీసుకున్న వారి జాబితాను ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని.. మండల స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ... మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమన్ నాయక్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓలు గోపి రామ్, డి.ఎస్. వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



### ప్రజావాణిలో అందిన వినతులు..

జనగామ జిల్లా కేంద్రం నుండి 13వ వార్డుకు చెందిన చెరుకు ప్రమీల తన కుమారుడు శ్రీకాంత్ దివ్యాంగుడని, తాము పురాతనమైన పెంకుటింట్లో నివసిస్తున్నామని, తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన రైతులు పొరల కృష్ణ, కర్రె రవీందర్, బామండ్ల పెద్దాపురం రైతులు విజ్ఞాపన అందిస్తూ.. కోమటి చెరువు, బ్రాహ్మణకుంట చెరువు శిఖంలో బోర్లు వేసి వ్యవసాయం చేస్తు.. పట్టా భూములకు దారి లేకుండా చేశారని, వ్యవసాయ సీజన్ మొదలైనందున తాము పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పాలకుర్తికి చెందిన ఇ. నాగరాజు తాను దివ్యాంగుడినని, ఉన్నత విద్యలు అభ్యసించానని, తనకు జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన గంకిడి వీరారెడ్డి తాను అంధుడినని, హైదరాబాద్‌లోని జీఎస్టీ కార్యాలయంలో పనిచేస్తానని, తన వంతు వాటాకు వచ్చిన 1 ఎకరం 10 గుంటలతో పాటు ఇంటి స్థలం కూడా తన అన్న, వదినలు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హాస్టళ్లలో దోమల నివారణకు స్ప్రే



**వరంగల్ వాయిస్, పరకాల:** వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించేందుకు పరకాల పట్టణంలోని ప్రభుత్వ హాస్టళ్లలో సోమవారం దోమల నివారణ మందు (ఆల్ఫా సైఫర్ మెత్రిన్) స్ప్రే చేయించారు. హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్ నేతృత్వంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తుగా దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు రాయపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం, తేమ ప్రదేశాల్లో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలకు డెంగీ, మలేరియా, డయేరియా వంటి ప్రాణసంకటమైన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉన్నందున, వైద్య ఆరోగ్య శాఖ ముందస్తుగా ఈ చర్యలు చేపడుతోందని ఆమె వివరించారు. దీనిలో భాగంగా పరకాలలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, పాలిటెక్నిక్ హాస్టళ్లు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ (మలక్‌పేట్), ఆత్మకూరు హాస్టల్‌తో సహా మొత్తం 8 హాస్టళ్లలో నేడు స్ప్రేయింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్ప్రే టీమ్‌తో పాటు స్థానిక పీహెచ్‌సీ వైద్యధికారిణి డాక్టర్ దివ్య, ప్రిన్సిపాల్‌లు, హాస్టల్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎం.ఎల్.హెచ్.పి. డాక్టర్లు మాధవి, అపర్ణ, జ్యోతి, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, హెల్త్ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి:** తమతో కలిసి చదువుకున్న మిత్రుడికి ఆపత్కాలంలో రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. . మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన అచ్చ మహేందర్ (2005 ఎస్ఎస్‌సీ బ్యాచ్) తండ్రి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మహేందర్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు, తమ మిత్రుడికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వారంతా కలిసి రూ. 20,000/– నగదును అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైనాల మహేందర్, బల్తా రాజు, ముస్కా రాజ్ కుమార్, నాని కృష్ణమోహన్, కత్తి రాజు, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, రత్న చిరంజీవి, బొడ్డుపల్లి సతీష్, అచ్చ రాజయ్య, గాలి సుధాకర్, కోడిమాల శ్రీనివాస్, మంగళంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేయాలి

- 17న మహాధర్నా జయప్రదం చేయండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ‘ఆపరేషన్ కగార్’ పేరుతో కొనసాగుతున్న హింసను తక్షణమే ఆపివేయాలని, మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ పార్టీతో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే మధ్యభారతంలో ఈ హింసాకాండ కొనసాగుతోందని ఆయన విమర్శించారు. ఆదివాసులను ఆ ప్రాంతం నుండి వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం దుశ్చర్యలకు పాల్పడుతోందని, ఈ క్రమంలోనే లాయిడ్ అనే సంస్థకు దాదాపు 2100 ఎకరాలను అప్పగిస్తూ కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చిందని ఆయన



అన్నారు. ఈ సాయుధ దాడులలో వందలాది మంది బలవుతున్నారని, తక్షణం ఇక్కడ శాంతిని నెలకొల్పడమే ఏకైక మార్గమని శాంతి చర్చల కమిటీ భావిస్తోందని, అందుకోసం ‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేసి తక్షణమే శాంతి చర్చలు జరపాలని చర్చల కమిటీ కోరుతోందని బాలరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు, ప్రజా సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయంత్, ఎస్. పానీ, భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ఓం బ్రహ్మం, శంకర్ రావు, రాంబ్రహ్మం, చైతన్య మహిళా సంఘం కన్వీనర్ చంద్రకళతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం



**వరంగల్ వాయిస్, నడికూడ:** నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో మాదన్నపేట జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, ఆ జట్టుకు ట్రస్టు ద్వారా రూ. 20,016/– నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కౌకొండ జట్టుకు రూ. 10,016/– నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోనే ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, తద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారని, కాబట్టి యువత క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌ను కలిసిన ఏఐటీయూసీ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌ను ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వెల్పుల సారంగపాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల ధర్మరాజు, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సభ్యులు పూర్ణచందర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్ ఏలియా, ఎస్.కె. షమీమ్, మూర్తి రాజు, బైరబోయిన గట్టయ్య, ఆజమ్ కలిసి కమిషనర్‌కు పుష్పగుచ్ఛం, స్వీట్లు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు, ఉద్యోగులపై ప్రేమ, అభినందనలు ఉండాలని వెల్పుల సారంగపాణి కమిషనర్‌కు విన్నవించారు.

## డ్రంక్ డ్రైవ్‌లో వాహనదారులపై కొరడా


**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై అధికారులు కొరడా ఝుళిపించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ. 1500/– జరిమానా విధించారు. అంతేకాకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 30 మంది వాహనదారులకు రూ. 38,900/– జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు. ఈ చర్యలతో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీడబ్ల్యూజేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జె యూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు. వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. కాగా, డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యవర్గ సభ్యులు చెల్లోజు నవీన్ కుమార్, ఓంకార్, గన్ను కార్తీక్, ఎండీ అఫ్రోజ్, ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధికారి రవిపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు అధికారి రవిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంటేరు చక్రి హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అసమానతలు, అన్యాయం జరుగుతోందని, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, న్యాయమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరుపేదలను అర్హులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరిన ప్రజలను, ప్రజా సంఘాల నాయకులను, యువత పట్ల వార్డు ఆఫీసర్ దురుసుగా, దుర్భాషలాడుతూ, అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తున్నారని ఒంటేరు చక్రి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత సోమవారం (జూన్ 09న) మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగిందని, అడిగిన ప్రజల పట్ల ఆగ్రహంతో పెట్రోల్ పోసి తగులబెడతానని బెదిరించారని ఆయన ఆరోపించారు. ఆ రోజే ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ప్రజావాణి సమయం మించిపోవడంతో నేడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. సదరు వార్డు అధికారిపై విచారణ జరిపి తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఒంటేరు చక్రి కలెక్టర్‌ను కోరారు.

# నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన టీఎన్జీఓ నేతలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ ఐఏఎస్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వీ, మెహబూబ్, అజీమ్, రమేష్, ఫాతిమా, సురేఖ, నాగరాణి గ్రేస్, చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పేదల కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ/కొత్తపల్లిగోరి:** పేదలకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్‌పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట, కొత్తపల్లి (కే), నిజాంపల్లి, రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వోలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులైన పాలకుర్తి తిరుపతి – స్వప్నల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్‌పూర్, కొత్తపల్లి (కే) గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరిలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

**అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సందేశం..**

కొత్తపల్లిగోరి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డీఎంఎఫ్టీ నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... భావితరాలకు స్ఫూర్తి ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన దేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని, ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందని, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇళ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీబీరన్న దేవాలయ కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా కోరే కృష్ణ

## ప్రధాన కార్యదర్శి మురికి రాజు





**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలో గల కరీమాబాద్ లో సోమవారం రోజున శ్రీ బీరన్న గుడి ఆవరణలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ బీరన్న స్వామి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది నూతన కమిటీ అధ్యక్షుడు కోరే కృష్ణ, ఉపాధ్యక్షులు కదారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్ కోశాధికారి నరిగ లక్ష్మణ్ ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం మండల కొమురెల్లి కోరే కుమారస్వామి బందారి రాజేశ్వర్ ఆర్గనైజర్స్ నంద నవీన్ కొట్టె సదానందం గుట్ట మల్లేశం కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి వాసూరి శ్రీనివాస్ ఎమ్మె వేణు, కోరే రమేష్, అన్న శ్రీనివాస్, మురికి చిన్న రవి, కంచ మెట్టయ్య, కొమ్ము రాజు, కాటం సతీష్, బందారి మల్లేశం, కుల పెద్దలు మండల రాజు, దయ్యాల పురుషోత్తం సమక్షంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, కురుమ కులస్తులు హాజరయ్యారు. నూతన కమిటీ సభ్యులు కురుమ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.


# కలెక్టర్ స్నేహా శబరీష్ ను కలిసిన నాయిని, ఇనగాల




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ ను సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆమెకు పూల బోకేతో పాటు మెమొంటోను బహూకరించారు.

# ఇంటర్ అడ్వాన్స్ ఫలితాల్లో ధర్మసాగర్ విద్యార్థులకు మెరుగైన మార్కులు







**వరంగల్ వాయిస్, ధర్మసాగర్:** నేడు విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ పరీక్షల్లో ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బీపీసీ విభాగంలో అక్షర 423 మార్కులు, జాస్మిన్ 412, సుప్రియ 410 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో నవనీత్ 466, హర్షిత్ సాయి 464 మార్కులు సాధించగా, ఈ అడ్వాన్స్ పరీక్షలలో మరింత మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను పొందారు. వారిలో మణి ప్రీతమ్, హితేష్ 462 మార్కులు, ధాత్రి 461, మోజెస్, హర్షవర్ధన్ 457 మార్కులు, ప్రణయ్ 454, రిషబ్ 452 మార్కులు సాధించారు. సీఈసీలో మరం త్రివేణి 402, హెచ్ఈసీలో 429 మార్కులు పొందారు. ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వేసవిలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ తరగతులను నిర్వహించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించామని తెలిపారు. ప్రస్తుతం ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యలో చేరేవారికి కడియం ఫౌండేషన్ తరఫున ఆర్థిక సహాయం అందిస్తున్నామని కూడా ప్రిన్సిపాల్ వివరించారు.

# బైపీసీలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన మోషన్ విద్యార్థిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తాజాగా విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో హనుమకొండలోని రాజస్థాన్ కోటకు చెందిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఒల్లోజి హరిహరిణి (నెం: 2538118220) రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో ఆమె 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, ఈ ర్యాంకు సాధించిన విద్యార్థిని హరిహరిణిని అభినందించారు. ఆమె విజయం కోసం కృషి చేసిన అధ్యాపకులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక చైతన్యం లయన్స్ లక్ష్యం కావాలి

◆ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

◆ ఘనంగా లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ వేడుకలు

◆ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**వరంగల్ వాయిస్, జనగామ:** సామాజిక రుగ్మతల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం అనివార్యమని జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ (50వ వార్షికోత్సవ) వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ వై. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు లయన్స్ క్లబ్‌లు ఆరోగ్య, విద్యా రంగాల్లో చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కూడా ఆ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతోందని, కాబట్టి లయన్స్ క్లబ్‌లు ఇప్పుడు సమాజానికి ఇబ్బందిగా ఉన్న సామాజిక రుగ్మతల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకించి ప్లాస్టిక్ నిషేధం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అనివార్యమని, రానున్న రోజులలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ, అధికారులుగా తమ వంతు సహకారం, ప్రోత్సాహం తప్పనిసరిగా లయన్స్ క్లబ్‌లకు ఉంటుందని తెలియజేశారు. జనగామ పట్టణంలో సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ కుంట ప్రాంతంలో అందరికీ ఉపయుక్తంగా ఉండే పార్కును ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు అహ్మదాబాద్‌లో లయన్స్ క్లబ్ కార్యక్రమాల గురించి తెలుసుకున్నా కానీ పాల్గొనలేకపోయానని, ప్రస్తుతం ఒక అధికారిగా పాల్గొనడం సంతోషదాయకం అని అన్నారు. 50 సంవత్సరాలుగా జనగామ ప్రాంతంలో సేవలందించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, ప్రత్యేకించి వ్యవస్థాపక సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌ను క్లబ్ పూర్వ అధ్యక్షుడు, రీజియన్ చైర్మన్ (డి) చంద్రగిరి శ్రీనివాస్ సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా స్థానిక అగ్రగామి పత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచికను గౌరవ అతిథులు ఆవిష్కరించారు. అలాగే క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పూర్వ అధ్యక్షులు, ఎల్‌సీఐఎఫ్‌కు నిధులు విరాళంగా ఇచ్చిన మెల్విన్ జోన్స్ ఫెలో సభ్యులను సన్మానించారు. వేడుకలో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించారు. తొలుత ప్రోగ్రాం కమిటీ చైర్మన్, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కె. గోవింద్ రాజ్ క్లబ్ చరిత్రను సింహావలోకనం చేస్తూ సంక్షిప్తంగా వివరించారు. సేవల తో పాటు నాయకత్వ పురోభివృద్ధికి, క్లబ్‌ల విస్తరణకు కృషి చేసి ప్రస్తుతం జిల్లాలో ఉన్న క్లబ్‌లలో అత్యధిక శాతం జనగామ వంశ వృక్షం నుండి వచ్చినవేనన్నారు. క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అతిథులకు పేరు పేరున సంబోధిస్తూ స్వాగతం పలికారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ గ్యాట్ ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి, ఇటీవల దివంగతులైన కాసం అంజయ్య సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్ జనగామ క్లబ్ ఆదర్శ క్లబ్‌గా వెలుగొందగలదని అభిలషించారు. ఈ సందర్భంగా సభ్యులకు ఆయన ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు పక్షాన సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడం, గవర్నర్‌గా తాను ఉండడం ఆనందదాయకం అన్నారు. క్లబ్ 51వ అధ్యక్షుడుగా అడ్వకేట్ బి. దయాకర్ రెడ్డి, కార్యదర్శిగా సీహెచ్. బాబురావు, కోశాధికారిగా కాశం సుకుమార్‌తో పాటు వారి టీం కార్యవర్గ సభ్యులచేత ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ ఎం. సుధాకర్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా త్యాగానికి ప్రతీక అయిన రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. జనగామ క్లబ్ సభ్యులను అభినందిస్తూ మల్టిపుల్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, మల్టిపుల్ విస్తరణ చైర్మన్ లయన్ ఎస్. ఎం. రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కె. రాజేందర్ రెడ్డి, డా. డి. లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, టి. లక్ష్మీ నరసింహ రావు, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశురాములు శుభాశీస్సులందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్, క్యాబినెట్ కోశాధికారి (డి) చల్లా రఘునాథ్ రెడ్డి, గ్యాట్ జిల్లా లీడర్స్ డా. వి. శారద, ఆర్. రమణారెడ్డి, టి. వెంకటీ రెడ్డి, డా. జి. ప్రమోద్ కుమార్ గుప్త, కృష్ణ జీవన్ బజాజ్, కె. సుభాష్, జిల్లా చీఫ్ సెక్రటరీ సర్వీసెస్ మార్గం ప్రభాకర్, రేగూరి వెంకన్న, కె. రాంగోపాల్ రెడ్డి, రీజియన్ చైర్మన్‌లు చందుపట్ల రెడ్డి, జోన్ చైర్మన్‌లు శ్రీభాష్యం రఘు, కె. ఉపేందర్, ఫజ్జూరి జయహరీ, గోపయ్య, కె. ఉప్పలయ్య, అల్లాడి ఈశ్వర్ రావు, టి. వెంకట నారాయణ, మరలా భిక్షపతి, చందా హన్మంతరావు, డా. కల్నల్ మాచర్ల భిక్షపతి, టి. కృష్ణారెడ్డి, బుస్సా సిద్ధేశ్వర, జి. చంద్రశేఖర్ రావు, జి. రామచంద్రం, మర్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలకు వీసీ అనుసంధానం ప్రారంభం

**వావిలాలలో వీక్షించిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్**



**వరంగల్ వాయిస్, జమ్మికుంట:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) అనుసంధాన కార్యక్రమాన్ని, సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం వావిలాల రైతు వేదికలో వీక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న సదానందం మాట్లాడుతూ, రైతులు ప్రతి మంగళవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని వీక్షించి, శాస్త్రవేత్తలు అందించే సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేష్, ఏఈఓ అర్చన, వావిలాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము, మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్, రైతు సోదరులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి, గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి, మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు. రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ, డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఈఈపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ రికార్డుల ప్రకారం లేని నాలాను డిజిటల్ సర్వే అంటూ మ్యాప్ లో ఉన్నట్లు చూపిస్తూ తాను నిర్మించుకున్న ఫంక్షన్ హాల్ అనుమతిని రద్దు చేసిన జరిగేషన్ ఈఈ శంకర్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు మెరుగు రమేశ్ సోమవారం ప్రజావాణిలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు రమేశ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామంలోని సర్వేనెంబర్ 323లో ఎకరం 36 గుంటల భూమి కొనుగోలు చేసి, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అన్ని రకాల అనుమతి తీసుకుని పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే, తన స్థలం పక్కనున్న కరిమిళ్ల విక్రమారావు ప్రలోభాలకు లోనై ఇరిగేషన్ ఈఈ శంకర్నాయక్ ఫంక్షన్ హాల్ నిర్మాణ అనుమతి రద్దు చేశారని ఆరోపించారు. విక్రమ్ రావు మార్నేని రవీందర్రావు బంధువు కావడంతోనే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన ఈఈ కొన్ని ఏళ్లుగా లేని నాలాను ఉన్నట్లు చూపుతూ తప్పుడు నివేదిక అందజేశారన్నారు. ల్యాండ్ రికార్డ్స్ సర్వే విభాగం అధికారి ఏడీతో సర్వే చేయించగా భూమిలో నాలా లేదని తేలినట్లు తెలిపారు. వెంటనే స్పందించి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని రమేశ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను కలెక్టర్, జిల్లా అధికారులు స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బీ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, సంగెం:** మండలంలోని మొండ్రాయి గ్రామంలో నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రైతులతో ముచ్చటించారు. రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ 'రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో ప్రత్యక్ష ముఖాముఖి, ఆదర్శ రైతుల అనుభవాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోనే దాదాపు రూ. 78 వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలను ఇప్పటికే అమలు చేసి, వివిధ రాష్ట్రాలకు ఒక దశ, దిశ చూపించిందని కొనియాడారు.ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.



# కౌన్సిల్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి పనుల పురోగతి పరిశీలన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్మిస్తున్న కౌన్సిల్ హాల్ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. కౌన్సిల్ హాల్ నవీకరణ పనులను పూర్తి చేసి వారంలోగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేయనున్న సీటింగ్ లను ఇరువురు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు రవికుమార్, మాధవి లత, డీఈ రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈలు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..

ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 111 ఫిర్యాదులు రాగా అందులో ఇంజనీరింగ్ సంబంధిత దరఖాస్తులు 26, టౌన్ ప్లానింగ్ 58, హెల్త్ సానిటేషన్ తొమ్మిది, ప్రాపర్టీ టాక్స్ తొమ్మిది, మంచినీటి సరఫరా ఐదు, హార్టికల్చర్ రెండు, ఎలక్ట్రికల్ రెండు దరఖాస్తులు అందినట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సెక్రటరీ అలివేలు, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, టీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బొద్ది రెడ్డికి ఘన సన్మానం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డిని సోమవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం, కాంగ్రెస్ పార్టీలో బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన సేవలను అశోక్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం కేశవమూర్తి, వంగరి నరేందర్, కూరపాటి రమేష్, బొమ్మాటి దేవిక, సాంశాని శ్రీమన్నారాయణ, మహమ్మద్ అఫ్జల్, బొడ్డు విష్ణువర్ధన్, కందికొండ రాజు, మూడ్ జయ్ పాల్, ఓనమాల శంకర్, బత్తిని జీవన్, ప్రభుదాస్, దుబాశి నంద కిశోర్, బొడిగె ప్రదీప్, ఓడపల్లి శ్రీనివాస్, శివ జ్యోతి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు. – **వరంగల్ వాయిస్, హనుమకొండ**

# కలెక్టర్‌గా ఏడాది పూర్తి

- డాక్టర్ సత్య శారదను సత్కరించిన ఉద్యోగులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అధికారులందరి సమిష్టి కృషితో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించడంలో జిల్లాను ముందు వరసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సత్య శారద బాధ్యతలు చేపట్టి సోమవారానికి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు జిల్లా అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో అధికారుల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించి జిల్లాను ముందు ఉంచడంలో కృషి చేశామన్నారు. జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, నేషనల్ హైవే, విమానాశ్రయం, నర్సంపేట జిల్లా ఆసుపత్రి తరతర ప్రతిష్టాత్మక కార్యక్రమాలను శ్రీకారం చుట్టి సునాయాసంగా తుది దశకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, టీజీఓ ప్రెసిడెంట్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఫణి కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్, డీపీఓ అనురాధ, వైస్ ప్రెసిడెంట్ డీసీఓ నీరజ, డీఆర్ డీఓ కౌసల్యా దేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు కలెక్టర్ కు అభినందలు



తెలిపారు.

## గ్రీవెన్స్ కు 127 ఫిర్యాదులు..

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈఓ రామి రెడ్డి, డీఆర్ డీఓ కౌసల్య దేవి, హౌజింగ్ పీడీ గణపతిలతో కలసి ప్రజావాణి వినతులు స్వీకరించారు. ఈ ప్రజా వాణిలో రెవెన్యూ శాఖకు 51, పీడీ హౌసింగ్ 12, జీడబ్ల్యూఎంసీ వరంగల్ 13 దరఖాస్తులు రాగా వివిధ శాఖలకు సంబంధించినవి 51 దరఖాస్తులు మొత్తం 127 వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.











# మంత్రి, అధికారులను కలిసిన కమిషనర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బల్దియా కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, హనుమకొండ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ కె.పట్టాభి రామారావు, వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వీబీ.నిర్మల గీతాంబలను వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు. గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ–రవి నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి నగర నూతన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com